క్లుప్తంగా

చార్జ్ అప్పగించని గుండ్లాపల్లి కార్యదర్శి

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి గ్రామ కార్యదర్శి గత నెల 17వ తేదీ నుంచి విధులకు గైర్హాజరవుతుండటంతో ఆయన స్థానంలో నాగన్నపాలెం గ్రామ కార్యదర్శిని ఇన్‌చార్జిని నియమించి సదరు కార్యదర్శిపై డీపీఓకు ఎంపీడీఓ జ్యోతి ఫిర్యాదు చేశారు. కానీ, ఇప్పటి వరకూ ఇన్‌చార్జిగా నియమించిన కార్యదర్శికి చార్జ్ ఇవ్వకుండా గుండ్లాపల్లి గ్రామ కార్యదర్శి కాలాయాపన చేస్తుండటంతో పాటు అతనిపై డీపీఓ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌చార్జికి బాధ్యతలు అప్పగించి గ్రామంలో ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

చుండూరు మృతవీరులకు ఘన నివాళులు

ఒంగోలు వన్‌టౌన్: చుండూరు మృతవీరుల వర్ధంతి కార్యక్రమాలను బుధవారం పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జార్జి, ఓపీడీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పేరం సత్యం, దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ రవిశంకర్, పి.యోహాను నివాళులర్పించి మాట్లాడారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని క్రిస్టియన్‌పాలెం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులకు సామూహిక సీమంతాల వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ అంజమ్మ, సూపర్‌వైజర్ రమ, ప్రథమ కో ఆర్డినేటర్ వెంకటలక్ష్మి, పాఠశాల హెచ్ఎం విజయభానుశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

మద్దిరాలపాడులో...

నాగులుప్పలపాడు: తల్లిపాలు బిడ్డకు టీకాలా పనిచేస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ తెలిపారు. బుధవారం మద్దిరాలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ హైమావతి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికే గ్రామ కమిటీలు

● వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి మేరుగు నాగార్జున


వైఎస్సార్ సీపీ ఎర్రగుడిపాడు గ్రామ కమిటీతో మాజీ మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్: వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలను నియమిస్తున్నట్లు ఆ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. బుధవారం చీమకుర్తి మండలంలోని మంచికలపాడు, ఎర్రగుడిపాడు గ్రామాల్లో మేరుగు నాగార్జున ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీలను నియమించారు. పార్టీ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు యనం శేషరెడ్డి, నాయకులు శ్రీధర్ల శేషు, ఓబుల్‌రెడ్డి, జి.ఓబుల్‌రెడ్డి, గంగిరేకుల వెంకటరావు, నల్లూరి చంద్ర, మొగిలిచెట్టి వెంకటేశ్వర్లు, పెరికల నాగేశ్వరరావు, పొన్నపల్లి నాగేశ్వరరావు, అత్యాల అంకయ్య, మాగులూరి ఇమ్మానియేల్, జడ రాజు, ఆడవయ్యా, మండలంలోని పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మంచికలపాడు గ్రామ కమిటీ...

అధ్యక్షునిగా పొన్నపల్లి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా గుణపాటి నాగిరెడ్డి, మాగులూరి ఇమ్మానియలు, ప్రధాన కార్యదర్శులుగా చలువాది రమేష్, జడ దేవానందం, కార్యదర్శులుగా పెరికల మల్లికార్జున, రావూరి వెంకటేశ్వర్లు, మాగులూరి అడివయ్య, రావినూతల బాబు, గుణపాటి రవీంద్రారెడ్డి, వుల్లి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా మాగులూరి సుబ్బారావు, దాసరి పెద్ద, జనామాల సుబ్బారావు, సాలవ సుబ్బారావు, మాగులూరి రమేష్, పాదలకూరు నాగరాజు, రావూరి చిన్న అంజయ్య, కట్టా కృష్ణ, చలువాది సుబ్బారావు, సాయి సింగ్, బూత్ కన్వీనర్‌గా జడ నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బొమ్మతోటి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షునిగా పాదలకూరు వెంకటరావు, యూత్ వింగ్ అధ్యక్షునిగా కోరా నాగార్జున, రైతు విభాగం అధ్యక్షునిగా పొన్నపల్లి సుబ్బారావు, సేవాదళ్ అధ్యక్షునిగా జడ మరియదాసు, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా పెరికల గణేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా రావూరి వెంకటలక్ష్మిని నియమించారు.

ఎర్రగుడిపాడు గ్రామ కమిటీ...

అధ్యక్షునిగా వి.వెంకటపతిరాజు, ఉపాధ్యక్షులుగా బి.శ్రీను, తెల్లమేకల శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా ఎం.ఆంజనేయులు, పత్తి సుధీర్ బాబు, కార్యదర్శులుగా కొనికి బాబూరావు, ఎం.అంజయ్య, గొల్ల ఎల్లమంద, గొల్ల పున్నయ్య, బి.నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా దార్ల వెంకటరావు, పూరిమెట్ల రామంజులు, గొల్ల శ్రీరాములు, జి.శ్రీను, జి.అంజయ్య, బూత్ కన్వీనర్‌గా కొండరాజు సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా జి.రాంబాబు, బీసీ సెల్ అధ్యక్షునిగా రావులపల్లి రామాంజి, యూత్ వింగ్ అధ్యక్షునిగా గొల్ల ప్రవీణ్, రైతు విభాగం అధ్యక్షునిగా కోండ్రాజు నాగేశ్వరరావు, సేవాదళ్ విభాగం అధ్యక్షునిగా గొల్ల కిరణ్, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా గోల శ్రీను, మహిళా విభాగం అధ్యక్షురాలిగా గొల్ల వీరమ్మను నియమించారు.

వైఎస్సార్ సీపీ నాయకులకు నివాళులు

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో మృతిచెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు తేళ్ల సుబ్బయ్యకు మాజీ మంత్రి మేరుగు నాగార్జున బుధవారం ఘనంగా నివాళులర్పించారు. సుబ్బయ్య జ్ఞాపకార్థ కూడికకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గుమ్మలంపాడులో వైఎస్సార్ సీపీ నాయకుడు బొడ్డపాటి బ్రహ్మయ్య అత్తగారైన నెప్పల అనసూయమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, నాయకులు రావూరి శ్రీనివాసరెడ్డి తేళ్ల డేవిడ్‌రాజు, తేళ్ల సుబ్బారావు, తేళ్ల అనిల్, బుట్టి వెంకట్రావు, బుట్టి విష్ణు, నూకతోటి రాజేష్, సర్పంచ్ పాశ్వా సాహెబ్, బొడ్డపాటి ఆంజనేయులు, మొలకలపల్లి సుబ్బారావు, మంగపాటి శ్రీను, బొడ్డపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటాలి

ఒంగోలు మెట్రో: మొక్కలను రక్షించడం ద్వారా అవి మనల్ని రక్షిస్తాయని జిల్లా యువజన అధికారి మహేంద్రరెడ్డి అన్నారు. పీఎం మోదీ పిలుపు మేరకు అమ్మ కోసం ఒక మొక్క నాటడం కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని మంగమ్మ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం పలు రకాల మొక్కలు నాటారు. కళాశాల ఏవో రాంబాబు, ప్రిన్సిపాల్ రంగారావు, బోర్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు 1,796 మంది దూరం

కొత్తపట్నం: మండలంలోని 1,796 మంది అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నగదు జమ కాలేదని తహసీల్దార్ కె.శాంతి, మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు తెలిపారు. కొత్తపట్నం రైతు భరోసా కేంద్రంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెలాఖరుకు తప్పులు సరిచేసి 1,796 మందికి అన్నదాత సుఖీభవ పథకం నగదు జమయ్యేలా చూడాలని కోరారు. వీఆర్వోలు, వీఏఏలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ వద్ద ఉన్న ఆధారాలు తీసుకెళ్లి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్లచే సరిచేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీపై దాడి హేయం

ఒంగోలు సిటీ: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై టీడీపీ గూండాలు దాడి చేయడం నియంతృత్వమని, హేయమని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు ధ్వజమెత్తారు. బుధవారం ఒంగోలులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీపై దాడిచేసి ఆయన కారును ధ్వంసం చేయడం పిరికిపంద చర్యని అన్నారు. బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన మా నాయకుడిపై జరిగిన దాడిని యావత్ బీసీలపై జరిగిన దాడిగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీడీపీ నాయకులకు చేతనైతే చంద్రబాబుకు చెప్పి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయించాలని, అంతేగానీ, వైఎస్సార్ సీపీ నాయకులపై దాడులు, అక్రమ కేసులు, అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇలాగే కొనసాగితే ప్రజా ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ ఒంగోలు నగర ఫ్లోర్ లీడర్ ఇమ్రాన్ ఖాన్, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దాసరి కరుణాకర్, నాయకులు ఫణిదపు సుధాకర్, పిగిలి శ్రీనివాస్ యాదవ్, కోటి యాదవ్, బొద్దు వేణు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు

సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి


అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

మద్దిపాడు: సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ వి.జ్యోతి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, డీఏలకు బుధవారం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ పాల్గొని మాట్లాడుతూ ఆర్‌టీఐ పెట్టిన అర్జీదారులకు సక్రమమైన సమాచారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. అర్జీదారుడు అప్పిలేట్‌కు వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులదేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రఘుబాబు, ఏఓ వరప్రసాద్, ఎంఈఓ ఎంపీఆర్ ఆంజనేయులు, ఏపీఎం సుబ్బారావు, డాక్టర్ జగదీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పలు శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి

కొత్తపట్నం: అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా గృహాల నిర్మాణానికి కుటుంబానికి కనీసం రూ.6 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలోని ఈతముక్కల గ్రామంలో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘ మండల మహాసభ నిర్వహించారు. పట్టపు ప్రకాశం అధ్యక్షత వహించగా, ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా వ్యవసాయ కార్మిక సంఘ పతాకాన్ని సంఘ నాయకుడు పిల్లి కృష్ణ ఆవిష్కరించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, సీఐటీయూ మండల కార్యదర్శి సూరిని స్వామిరెడ్డి, తదితరులు పాల్గొనగా, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వెలుగు కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఆర్‌డీఏ పీడీ

నాగులుప్పలపాడు: స్థానిక వెలుగు కార్యాలయాన్ని డీఆర్‌డీఏ పీడీ నారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత అకౌంటెంట్ కోటేశ్వరి మండల సమాఖ్య బుక్స్ ఏ విధంగా రాస్తున్నారో పరిశీలించారు. పలు సలహాలు, సూచనలు చేశారు. రుణాలు చెల్లించని వారికి నోటీసులు పంపించారా..లేదా అని ఏపీఎం నరేంద్రకుమార్, సీసీలను ప్రశ్నించారు. అనంతరం మండలంలో జరుగుతున్న పనులు, లక్ష్యాలపై సమీక్షించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు సీహెచ్ శైలజ, సీసీలు రామకృష్ణ, కవిత, అరుణ, మేరీకుమారి, రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య, రైతు మిత్ర కె.బైరాగి పాల్గొన్నారు.

ఈ-పంటలో నమోదు చేసుకోవాలి

నాగులుప్పలపాడు: మండలంలోని కనపర్తి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి.వెంకటరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి రైతు సాగుచేసిన పంటను ఈ-పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత ఉండి కూడా అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు పడని వారు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

శిక్షణలో మెళకువలు తెలుసుకోవాలి

కొత్తపట్నం: గ్రామ వ్యవసాయ సహాయకులంతా శిక్షణలో మెళకువలు తెలుసుకుని రైతులకు తెలియజెప్పాలని మండల వ్యవసాయాధికారి జి.కిషోర్‌బాబు సూచించారు. మండల రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవనశాఖ సహాయకులకు ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రెండోరోజైన బుధవారం మండలంలో సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఏఈఓ అజయ్ కుమార్, ఏవీవో శ్రీనివాసులు, వీఏఏలు, వీహెచ్ఏలు, వీఎస్ఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీగిరి పవిత్రోత్సవాలు

ఒంగోలు మెట్రో: స్థానిక శ్రీగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలను ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి తెలిపారు. పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

క్రైస్తవ పుస్తక ప్రదర్శన ప్రారంభం

ఒంగోలు మెట్రో: లేమన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బ్యూటిఫుల్ బుక్స్ చెన్నై వారు ఏర్పాటు చేసిన క్రైస్తవ పుస్తక ప్రదర్శనను పాస్టర్ ఐజక్ బాబు, అగస్టీన్ బుధవారం ప్రారంభించారు. ఒంగోలులోని రాంనగర్ మొదటి లైన్లో ఎల్ఈఎఫ్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఈ నెల 12వ తేదీ వరకూ ఉంటుందని వారు తెలిపారు.